క్లుప్తంగా

వైఎస్సార్ బీమా అందజేత


బీమా నగదును అందజేస్తున్న ఎంపీడీవో మరియదాసు

పుల్లలచెరువు: పుల్లలచెరువు గ్రామానికి చెందిన బేతంశెట్టి నాసరయ్య (42) ఈ నెల 28వ తేదీ గుండెపోటు మరణించారు. అతని కుటుంబానికి వైఎస్సార్ బీమా ద్వారా నగదును శుక్రవారం పంపిణీ చేశారు. నాసరయ్య భార్య నిర్మలకు మట్టిఖర్చుల నిమిత్తం రూ.10 వేలను ఎంపీడీవో మరియదాసుఅందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి బాలునాయక్, వెల్ఫేర్ అసిస్టెంట్ సుధాకర్, వలంటీర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇ- క్రాప్ నమోదుతో ఉపయోగం

తాళ్లూరు (ముండ్లమూరు): ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలను ఇ- క్రాప్‌లో నమోదు చేయించుకోవడం ద్వారా రైతులకు లబ్ధి చేకూరుతుందని వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. కొత్తపాలెంలో శుక్రవారం క్షేత్ర పర్యటన నిర్వహించారు.

పంట నమోదుకు ఈకేవైసీ తప్పనిసరి

పెద్దారవీడు: సాగు చేసిన పంటలు నమోదు చేయించుకున్న రైతులు ఈకేవైసీ తప్పనిసరిగా చేయాలని మార్కాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి అన్నారు. మండలంలో గొబ్బూరు గ్రామం రైతు భరోసా కేంద్రం పరిధిలో రైతులు సాగు చేసిన పంటలను శుక్రవారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ 30వ తేదీలోపు పంటలను సాగు చేసిన రైతులు ఈకేవైసీ కచ్చితంగా వేయాలని సూచించారు. పంటల జాబితాలో సర్వే నంబర్లు, పొలంలో ఏ పంట సాగు చేశారని సూపర్ చెకింగ్ చేసిన అనంతరం ఈకేవైసీ చేయించుకున్న రైతులకు మాత్రమే పంటల బీమా వర్తిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి కే బుజ్జిబాయి, వీఏఏ, రైతులు పాల్గొన్నారు.

పెద్దారవీడు ఎస్ఐగా రాజ్‌కుమార్

పెద్దారవీడు: పెద్దారవీడు పోలీస్‌స్టేషన్‌లో నూతన ఎస్ఐ రాజ్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ పులి రాజేష్ కంభం పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. రాజ్‌కుమార్ ఒంగోలు తాలుకా పోలీస్‌స్టేషన్ నుంచి బదిలీపై వచ్చారు. నూతన ఎస్ఐ రాజ్‌కుమార్‌కు పోలీసులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఉన్నత పాఠశాల విద్యార్థులకు నగదు ప్రోత్సాహం

పెద్దదోర్నాల: రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ దూదేకుల రసూల్ రూ.20 వేల నగదును అందజేశారు. శుక్రవారం ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన వివిధ క్రీడాంశాల్లో పాల్గొనే విద్యార్థులకు నగదును అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగమూర్తితో పాటు పాటు వైఎస్సార్ సీపీ నాయకులు ఇబ్రహీం, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

నలుగురు జూదరులు అరెస్ట్

కంభం: మండలంలోని తురిమెళ్ల గ్రామ శివారులో శుక్రవారం పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై పులి రాజేష్ తెలిపారు. నిందితుల నుంచి రూ.5710 స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

నైపుణ్యాలపై అవగాహన పెంపొందించుకోవాలి

మార్కాపురం రూరల్: ప్రతి విద్యార్థి చదువుతో పాటు నైపుణ్యాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఈఎమ్‌డీపీ జిల్లా మేనేజర్ రమణకుమారి సూచించారు. శుక్రవారం మార్కాపురం మండలంలోని దరిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన సత్తా-అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తమ బలాబలాలు ఎప్పటికప్పుడు అంచనా వేసుకుని సమస్య పరిష్కారం దిశగా నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తిరుపతిరెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నాన్నారు.

దద్దవాడలో అమృత కలశ యాత్ర

కొమరోలు: మండలంలోని దద్దవాడ గ్రామంలో శుక్రవారం నా దేశం-నా మట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. దద్దవాడ గ్రామసచివాలయం సమీపంలో అమృత కలశ యాత్ర చేపట్టారు. మట్టి, బియ్యం సేకరించి సచివాలయానికి తరలించారు. సర్పంచ్ భూమా రమణమ్మ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నర్సరీల్లో నిబంధనలు పాటించాలి

మార్కాపురం రూరల్: మిరప నారు పండించే నర్సరీల యజమానులు తప్పకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఉద్యానవనశాఖాధికారి డి.రమేష్ తెలిపారు. శుక్రవారం మార్కాపురం మండలంలోని చింతగుంట్ల గ్రామంలో నర్సరీలను ఆయన తనిఖీ చేశారు. ఉద్యానశాఖాధికారి మాట్లాడుతూ.. కొనుగోలుకు చేసిన విత్తనాలకు సంబంధించిన రసీదులను తప్పనిసరిగా రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. నారు కొన్న రైతులు తప్పకుండా రసీదు తీసుకోవాలని సూచించారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో మేలు

దర్శి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సూచించారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో శుక్రవారం మాట్లాడుతూ ప్రతి అధికారి సహకరించాలని కోరారు. గ్రామాల్లో జరిగే క్యాంపులకు హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఎంపీడీఓ కుసుమకుమారి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


కారు అందజేస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

జగనన్నబడుగు వికాసం పేదలకు వరం

దర్శి: జగనన్న బడుగు వికాసం పేదల పాలిట వరం అని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. వైఎస్సార్ కేపీ దర్శి క్లస్టర్ పరిధిలో జగనన్న బడుగు వికాసం పథకం ద్వారా మంజూరైన కారును ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఏరియా కోఆర్డినేటర్ వసుంధరాదేవి, ఏపీఎం విజయలక్ష్మి పాల్గొన్నారు.

అందరికీ వైద్యం ప్రభుత్వ లక్ష్యం

పుల్లలచెరువు: సాధారణ రోగులతో పాటు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు కూడా నయం చేసి అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మండల ప్రత్యేకాధికారి సాయికుమార్ అన్నారు. మండలంలోని సీ కొత్తపల్లిలో శుక్రవారం జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటినీ, కుటుంబాన్ని ఆరోగ్యపరంగా సురక్షితంగా ఉంచడం కోసం రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నారు. వలంటీర్లు, ఆరోగ్య కార్యకర్తలు ఇంటి వద్దకే వెళ్లి వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేస్తారన్నారు. త్వరలో నిర్వహించే ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈయన వెంట ఎంపీడీవో మరియదాసు, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష

గిద్దలూరు రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం నుంచి అక్టోబర్ 20వ తేదీ వరకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ హేమలత ఒక ప్రకటనలో తెలిపారు. అంబవరం గ్రామంలో 30వ తేదీన, కంచిపల్లెలో అక్టోబర్ 3వ తేదీన, కొమ్మునూరులో 4న, వెల్లుపల్లెలో 5న, కేఎస్ పల్లెలో 6న, నరవలో 7న, తిమ్మాపురంలో 9న, తంబళ్లపల్లెలో 10న, పాదలకుంటపల్లెలో 11న, ముండ్లపాడులో 12న, ఓబులాపురంలో 13న, గడికోటలో 16న, ముండ్లపాడులో 17న, కొత్తకోట 18న, ఉయ్యాలవాడ గ్రామంలో 20వ తేదీన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వివరించారు.

నేటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష

ముండ్లమూరు: మండలంలోని 17 సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యసేవలు శనివారం నుంచి ప్రారంభిస్తామని ఎంపీడీఓ హనుమంతరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్


కొత్తపల్లిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

నేటి నుంచి జగనన్న సురక్ష వైద్య శిబిరాలు

మార్కాపురం: రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, శనివారం మార్కాపురం నియోజకవర్గంలోని తర్లుపాడు మండలం తాడివారిపల్లిలో నిర్వహించే వైద్య శిబిరంలో తాను పాల్గొంటున్నట్లు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం మార్కాపురంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. నాలుగేళ్లలో వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులొచ్చాయని, అందులో భాగంగా ప్రతి మండలంలో పీహెచ్‌సీలు పట్టణాల్లో అర్బన్ హెల్త్‌సెంటర్లు ప్రారంభమయ్యాయని, మార్కాపురం నియోజకవర్గంలో రెండు పీహెచ్‌సీలు మార్కాపురం పట్టణం, పొదిలిలో అర్బన్ హెల్త్ సెంటర్లను ప్రారంభించుకున్నామని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్షలో ప్రతి సచివాలయ పరిధిలో సచివాలయ పరిధిలో మెడికల్ క్యాంపులు నిర్వహించి బీపీ షుగర్, హెచ్‌బీ, యూరిన్ కల్చర్, మలేరియా, డెంగీ, కఫం పరీక్షలు ఉచితంగా నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయిన వారికి మందులు కూడా ఉచితంగా ఇస్తారన్నారు. తీవ్రమైన వ్యాధులున్నవారిని గుర్తించి నెట్‌వర్క్ హాస్పిటళ్లలో చేర్పించి అవసరమైన శస్త్ర చికిత్సలు కూడా ప్రభుత్వమే చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఎవరైనా వైద్యశిబిరానికి రాలేనివారుంటే వారి ఇళ్ల వద్దకే డాక్టర్లు వచ్చి సేవలందిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు, మండల జేసీఎస్ కన్వీనర్ కె.శివారెడ్డి, వై.రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

జగనన్న పాలన దేశానికే ఆదర్శం

కురిచేడు: రాష్ట్రంలో గడచిన నాలుగున్నరేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అభివృద్ధే మంత్రంగా పనిచేయటం వలన నేడు దేశానికి ఆదర్శంగా జగనన్న పాలన నిలిచిందని దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పడమర గంగవరంలో రెండో రోజు శుక్రవారం నిర్వహించారు. ముందుగా ఆలయాల్లో పూజలు చేసిన అనంతరం సచివాలయాన్ని ప్రారంభించారు. చిన్న సమస్యలను పది రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వైఎస్ జగన్‌మోహనరెడ్డి విద్యావ్యవస్థలో తీసుకొచ్చిన మార్పుల వలననే విద్యార్థులు ఎల్లలు దాటి ప్రశంసలు అందుకుంటున్నారన్నారు. మెడికల్ కళాశాలలను మంజూరు చేయటమే కాకుండా ఆరోగ్య శ్రీ ద్వారా మూడువేలకు పైగా వ్యాధులకు చికిత్స అందిస్తుండటం జగన్‌మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. సర్పంచ్ కాసు భాస్కరరెడ్డి, వివిధ విభాగాల నేతలు షేక్ సైదా, కండె గంగయ్య, కాకర్ల కాశయ్య, అన్నెం అరుణ, బుల్లం వెంకటనర్సయ్య, మేరువ సుబ్బారెడ్డి, ఆరె శ్రీను, మర్రి సుబ్రహ్మణ్యం, బెల్లం చంద్రశేఖర్, అన్నెం అమర్‌నాథ రెడ్డి, అన్నెం శ్రీనివాసరెడ్డి, ధనిరెడ్డి వెంకటరెడ్డి, ధనిరెడ్డి సుబ్బారెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మేరువ పిచ్చిరెడ్డి, వైవీ సుబ్బయ్య, వరికూటి వెంకటేశ్వర్లు, మాదిరెడ్డి రామకృష్ణారెడ్డి, సిద్ది వెంకటరెడ్డి, అన్నెం రామచంద్రారెడ్డి, మిల్లర్ బుజ్జి, చలమయ్య, స్వాములు, సాదం నాసరయ్య, తేలుకుట్ల ఏడుకొండల రెడ్డి పాల్గొన్నారు.


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

మాజీ ఎంపీపీకి మంత్రి సురేష్ పరామర్శ

త్రిపురాంతకం: మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి ఇటీవల బైక్‌పై వెళ్తుండగా కిందపడి కాలు ఎముక చిట్లి గాయమై వైద్యసేవలు పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శుక్రవారం ఆయన్ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఎస్ పోలిరెడ్డి, సచివాలయ కన్వీనర్ చల్లా యల్లారెడ్డి, గ్రామ సర్పంచ్‌లు పీ వెంకటలక్ష్మి, ఏలియా, ఉప సర్పంచ్ ఆళ్ల కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు సుబ్బారావు, మోహన్‌దాస్, మునలయ్య, అలయాల ట్రస్ట్‌బోర్డు మాజీ సభ్యుడు మల్లికార్జున్ వైఎస్సార్ సీపీ నాయకులు గుడిమెట్ల రంగయ్య, రంగబాబు, నక్కా చిన్నత్రిపురారెడ్డి, ఎస్ కృష్ణారెడ్డి, భవనం వెంకటరెడ్డి, బీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


ఆళ్ల ఆంజనేయరెడ్డిని పరామర్శిస్తున్న మంత్రి సురేష్

సుందరమ్మకు ఎమ్మెల్యే నివాళి

మార్కాపురం రూరల్: మార్కాపురం మండలంలోని గొట్టిపడియ గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకుడు వేల్పుల కాశిరెడ్డి తల్లి వేల్పుల సుందరమ్మ అకాల మరణం చెందారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి శుక్రవారం ఉదయం గొట్టిపడియ గ్రామానికి వెళ్లి ఆమె పార్థివదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

జగనన్న గృహ నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి

పుల్లలచెరువు: గ్రామాల్లో జగనన్న కాలనీల్లో నిర్మాణంలో ఉన్న గృహాలను త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి సాయికుమార్ కోరారు. శుక్రవారం హౌసింగ్‌డే సందర్భంగా చాపలమడుగులోని జగనన్న లేఅవుట్‌ను తనిఖీ చేసి పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ అవసరమైన వారికి బిల్లులు వెంటనే చెల్లిస్తారని అన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈయన వెంట ఎంపీడీవో మరియదాసు, ఏఈ జాన్‌సుందర్, ఏపీఎం వెంకటయ్య, ఏపీవో ఎలీషా తదితరులు పాల్గొన్నారు


చాపలమడుగు గ్రామంలో జగనన్న గృహాలను పరిశీలిస్తున్న అధికారులు

పశు పోషణతో ఆర్థిక పురోగతి

పొదిలి రూరల్: పశుపోషణతో ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని ఉన్నగురువాయుపాలెం పశు వైద్యాధికారి మంచికల మణిశేఖర్ పేర్కొన్నారు. పొదిలి మండలం ఉప్పలపాడు పంచాయతీలోని గోగినేనివారిపాలెంలో పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ లైవ్‌స్టాక్ మిషన్-జగనన్న పాల వెల్లువ రుణ మేళా కార్యక్రమం నిర్వహించారు. గొర్రెలు, మేకలు, నాటుకోళ్లు, పందుల పెంపకం యూనిట్లు, పాతరగడ్డి, సమీకృత దాణా తయారీ యూనిట్లు రాయితీపై మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు రుణ సౌకర్యాం కల్పించేందుకు పీడీసీసీ బ్యాంకు ముందుకు వచ్చిందన్నారు. కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ ఆనంద్, వెలుగు సీసీ లక్ష్మిరెడ్డి, రూట్ ఇన్‌చార్జి కృష్ణశాస్త్రి, శివనాగలక్ష్మి, బాదరయ్య పాల్గొన్నారు.


జగన్నాథపురంలో మందులు అందిస్తున్న డీపీఎం, సర్పంచ్

జగన్నాథపురంలో ఉచిత పశువైద్యశిబిరం

తర్లుపాడు: రిలయన్స్, ఎఫర్ట్ ఫౌండేషన్ సహకారంతో మండలంలోని జగన్నాథపురంలో ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు. కలుజువ్వల పాడు పశు వైద్యాధికారి డాక్టర్ సౌజన్య గ్రామంలో పశువులను పరీక్షించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించి టీకాలు వేయించాలన్నారు. ఖనిజ లవణ మిశ్రమ దాణా, నట్టల నివారణ మందులు, క్యాల్షియం మందులు అందజేశారు. కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి ఎం.సర్వేశ్వరరెడ్డి, వీఏఏ భార్గవి, గోపాలమిత్ర రామయ్య, సర్పంచ్ గంటా వెంకటరెడ్డి, ఎఫర్ట్ సిబ్బంది గంటా నారాయణరెడ్డి, గ్రామంలోని పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవస్వామి ఆలయ భూముల వేలం

మార్కాపురం టౌన్: శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం పరిధిలో ఏడాదిపాటు పచ్చి కొబ్బరిచిప్పలు పోగుచేసుకునేందుకు, నిరుపయోగంగా ఉన్న స్వామివారి భూములను కౌలుకు ఇచ్చేందుకు ఈఓ గొలమారి శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ పెనుగొండ కేశవరావు, దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో శుక్రవారం వేలం నిర్వహించారు. అక్టోబర్ 1 2023 నుంచి 2024 సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఆలయ పరిధిలో పచ్చికొబ్బరి చిప్పలు పోగుచేసుకునేందుకు వేలం నిర్వహించగా భానుచందర్ 1,50,500 రూపాయలకు హక్కు దక్కించుకున్నారు. గత ఏడాదికంటే ఈ ఏడాది రూ.30,500 స్వామివారికి ఆదాయం పెరిగింది. స్వామివారి భూములు 12.56 ఎకరాలకు కౌలుకు వేలం నిర్వహించగా రూ.13,500 ఆదాయం సమకూరింది. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కోటిరెడ్డి, పాటదారులు పాల్గొన్నారు.

చెన్నకేశవుని హుండీ ఆదాయం రూ.9.38 లక్షలు

మార్కాపురం టౌన్: పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయంలో హుండీని శుక్రవారం సాయంత్రం ఈఓ గొలమారి శ్రీనివాసరెడ్డి, చైర్మన్ కేశవరావు ఆధ్వర్యంలో సిబ్బంది లెక్కించారు. 5 నెలల 14 రోజులకుగానూ రూ.9,38,514 ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

మార్కాపురం: ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు రాఘవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రకాశం క్రికెట్ లీగ్ పోటీలు 6వ రోజు శుక్రవారం ఉత్సాహంగా సాగాయి. స్థానిక ఎస్‌వీకేపీ కళాశాలలో శుక్రవారం మొత్తం 4 మ్యాచ్‌లు నిర్వహించారు. సాయి లెవెన్స్ జట్టుపై మేకలవారిపల్లి, ఇందిరమ్మ కాలనీ టీమ్‌పై ఆర్సీబియన్స్, కోటి లెవెన్స్‌పై దరిమడుగు లెవెన్స్, రాయవరం జట్టుపై యూసఫ్ లెవెన్స్ జట్టు గెలుపొందింది. విజేతలకు వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జి రామకృష్ణారెడ్డి బహుమతి అందించారు.


బహుమతి అందిస్తున్న రామకృష్ణారెడ్డి

అంగన్‌వాడీలు.. ఆనందనిలయాలు..

కొనకనమిట్ల: అంగన్‌వాడీ కేంద్రాలను ఆనంద నిలయాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తోందని సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గొట్లగట్టులో సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ వారోత్సవాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పి.సుఖ్‌దేవ్, ఉప సర్పంచ్ గాడి కోనేటిరెడ్డి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రభుత్వ వైద్యాధికారి నరేంద్ర కుమార్ వివరించారు. అనంతరం పోషణ వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మార్కాపురంలో కేంద్ర బృందం పర్యటన

మార్కాపురం రూరల్: కేంద్ర ప్రభుత్వానికి చెందిన అధికారుల బృందం మార్కాపురం మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం పర్యటించింది. సెంట్రల్ గ్రౌండ్‌వాటర్ బోర్డుకు చెందిన సీనియర్ శాస్త్రవేత్త రవికుమార్ ఆధ్వర్యంలో బృందం మార్కాపురం మండలంలోని గజ్జలకొండ, మాలపాటిపల్లి, పిచ్చికుంటపల్లితోపాటు తర్లుపాడు మండలంలోని గానుగపెంట, పోతలపాడు, పెద్దారవీడు మండలాల్లో గ్రామాల్లో పర్యటించి భూగర్భ జలాల పరిస్థితిపై సమాచారం సేకరించారు. తమ నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని రవికుమార్ తెలిపారు. ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు ఎన్ని అడుగుల లోతులో ఉన్నాయి, బోర్లు వేస్తే ఎలాంటి నీరు వస్తోంది, తదితర అంశాలను పరిశీలించారు. వీరి వెంట ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జ్యోతి సృజన, ప్రతాప్ రెడ్డి ఉన్నారు.


భూగర్భ జలాలను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

గిద్దలూరు రూరల్: మండలంలో కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం, కౌలుకార్డులు పొందిన రైతులు డాక్టర్ వైఎస్సార్ రైతు భరోసా కింద నమోదు చేసుకోవాలని ఏఓ విజయభాస్కర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టాదారుపాసుపుస్తకం, కౌలుకార్డు, ఆధార్ నంబర్, ఫోన్ నంబరుతో రైతు భరోసా కేంద్రం వద్దకు వెళ్లి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే సాగు చేసిన పంటలను ఈ నెల 30వ తేదీలోగా ఈ క్రాప్‌లో నమోదు చేయించుకోవాలని తెలిపారు.

ఇగ్నైట్ యంగ్ మైండ్స్ విజేతలకు సన్మానం

తర్లుపాడు: గత వారం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇగ్నైట్ యంగ్ మైండ్స్ కార్యక్రమంలో భాగంగా క్విజ్ పోటీల్లో ద్వితీయ బహుమతి పొందిన కలుజువ్వలపాడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు వై.హేమవర్షిణి, జి.శ్రీనును హెచ్ఎం చిలకపాటి సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఎస్ఎంసీ చైర్మన్ బి.నారాయణరెడ్డి, సర్పంచ్ శిఖామణి, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, స్థానిక నాయకులు మందా కొండారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

మార్కాపురం: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మార్కాపురం ఆలిండియా రేడియో ట్రాన్స్‌మిషన్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ చుండూరి మాణిక్యరావు, బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం మునగాల చంద్రశేఖర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆకాశవాణి కేంద్రం, బాలుర ఉన్నత పాఠశాల సిబ్బంది సంయుక్తంగా హైస్కూల్లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. ఉపాధ్యాయులు జీఎల్ రమేష్‌బాబు, ఎ.ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, అస్మత్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత


కంభం పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు


సీజ్ చేసిన మద్యాన్ని చూపుతున్న మార్కాపురం పోలీసులు

కంభం: స్థానిక వైజంక్షన్ సమీపంలో అనుమతి లేకుండా మద్యం బాటిళ్లను తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై పులి రాజేష్ తెలిపారు. శుక్రవారం రాత్రి వైజంక్షన్ వద్ద ఓ వ్యక్తి 30 విస్కీ బాటిళ్లు, 12 బీర్ బాటిళ్లు తరలిస్తూ పట్టుబడ్డాడని చెప్పారు.

చింతగుంట్లలో మద్యం పట్టివేత

మార్కాపురం రూరల్: మండలంలోని చింతగుంట్ల గ్రామంలో శుక్రవారం అక్రమంగా నిల్వ ఉంచిన 17 మద్యం బాటిళ్లను రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో రెండు ప్రాంతాల్లో ఇద్దరు వ్యక్తులు మద్యం అమ్ముతుండగా దాడిచేసి మద్యం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహనీయుడు గుర్రం జాషువా

మార్కాపురం: కవి గుర్రం జాషువా మహనీయుడని రాష్ట్ర బీసీ కమ్యూనిటీస్ అసోషియేషన్ అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని బీసీ భవన్‌లో గుర్రం జాషువా జయంత్యుత్సవాల్లో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోలయ్య, న్యాయవాది పీఎల్‌పీ యాదవ్, ఆర్.రాంబాబు, శివప్రకాష్, మధు, గంగయ్య, రాధాకృష్ణ, యలమంద తదితరులు పాల్గొన్నారు.


జాషువాకు నివాళులర్పిస్తున్న పీఎల్పీ యాదవ్ తదితరులు

నాయీబ్రాహ్మణ సేవా కమిటీ ఎన్నిక

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలోని నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వ అధికారుల సహకారంతో తన వంతు కృషిచేస్తానని నూతన కమిటీ అధ్యక్షునిగా ఎన్నికైన నిట్టూరి రమేష్ తెలిపారు. నూతన నాయీబ్రాహ్మణ సేవా కమిటీ ఎన్నిక శుక్రవారం శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించారు. చప్పల్లి రామయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పట్టణ నాయీబ్రాహ్మణ కమిటీ అధ్యక్షులుగా నిట్టూరి వెంకట రమేష్, ఉపాధ్యక్షులుగా కర్రోల రాము, చెప్పల్లి రామకృష్ణ, తరిగొప్పుల రామయ్య, సీహెచ్.శివకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా తరిగొప్పుల పుల్లయ్య, సహాయ కార్యదర్శులుగా సీహెచ్ వాసు, ఎం మల్లికార్జున, టి.రామయ్య, టి.ఆంజనేయులు, కోశాధికారిగా సీహెచ్ వెంకటరమణ, ఉప కోశాధికారిగా చెప్పల్లి శివశంకర్, మరికొందరు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, రీడింగ్ రూమ్ కమిటీ అధ్యక్షుడు గుంటక సుబ్బారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

మామపై అల్లుడు దాడి

మార్కాపురం రూరల్: మామపై అల్లుడు దాడి చేసిన సంఘటన దరిమడుగు గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై వెంకటేశ్వరనాయక్ కథనం ప్రకారం.. బల్లికురవ మండలం కొత్తూరు గ్రామానికి చెందిన వి.బాలూనాయక్ కుమార్తె శారద 12 ఏళ్ల క్రితం దరిమడుగు గ్రామానికి చెందిన టి.మధును ప్రేమ వివాహం చేసుకుంది. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య విభేదాలు తలెత్తడంతో బాలూనాయక్ సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఆగ్రహించిన అల్లుడు కులం పేరుతో దూషిస్తూ మామపై ఇటుకరాయితో దాడి చేయడంతో తీవ్రగాయాలయ్యాయి. ఆయన మార్కాపురం జిల్లా వైద్యశాలలో చికిత్స పొందుతూ చేసిన ఫిర్యాదు మేరకు అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ జె.శ్రీనివాసులు తెలిపారు.